# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 15 మార్చి 2024 : పేజీలు 10


## కోట్ల రూపాయల

# అభివృద్ధి పనులకు శ్రీకారం





- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సుడిగాలి పర్యటన
- నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లు.. 20 డివిజన్లు ఉదయం 8 నుంచి.. సాయంత్రం 7 వరకు రికార్డు స్థాయిలో 30కి పైగా కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- ఓపెన్ జిమ్ లు, పవర్ బోర్ లు, కమ్యూనిటీ హాల్స్ ప్రారంభం
- ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేలా వాటర్ లైన్లు, పవర్ బోర్స్ ఏర్పాటు

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నాలుగు అసెంబ్లీ సెగ్మంట్ల పరిధిలో పలు అభివృాఎద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల

మిగతా 2లో

## చిన్న చిత్రాలకు మా మద్దతు

# ఎప్పుడూ ఉంటుంది

### మంత్రి కోమటిరెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: చిన్న చిత్రాలకు ప్రభుత్వ మద్దతు ఎప్పుడూ ఉంటుందని, చిన్న చిత్రాల వల్ల కూడా సినీ ఇండస్ట్రీకి ఎంతో మేలు జరుగుతుందని అలాంటివారికి తాను అండగా ఉంటానని సినిమాటోగ్రఫి శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. హైదరాబాద నేపథ్యంగా దర్శకుడు ప్రణీత్, నిర్మాతలు సంపత్ మాక, విజయ్ శేఖర్లు పాతంగ్ అనే సినిమాను రూపొందించారు. ఇందులో భాగంగా కొద్ది రోజుల క్రితం హే హలో నమస్తే అనే పాటను విడుదల చేశారు. ఈ పాటకు యూట్యూబ్లో మిలియన్ల కొద్ది వ్యూస్ రావడంతో మంత్రి ఈ చిత్ర బృాఎందాన్ని బంజారాహిల్స్లోని తన నివాసానికి పిలిచి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఈ సినిమా నేపథ్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చిన్న సినిమాల వల్ల ఎంతో మంది ఆర్టిస్టు, టెక్నీషియన్లకు ఉపాధి లభిస్తున్నదని అందువల్ల చిన్న సినిమాలకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వం తరవున తాము అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హీరో హీరోయిన్లు వంశీ వుజిత్, ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్లతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్ నాని బండ్రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నిఖిల్, రమేష్ మట్టా, రాజేందర్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా టీచర్లు

# పాఠాలను బోధించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః విద్యార్థులకు అర్థమయ్యేలా టీచర్లు పాఠాలను బోధించాలని, పాఠశాల మరమ్మత్తులకోసం మంజూరైన నిధులతో వెంటనే పనులు చేపట్టాలని, రేపటిలోగా పెండింగ్ బిల్లుల వివరాలను ఇవ్వాలని, పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకుని,రాత్రిపూట పోలీసులు పూర్తిస్థాయిలో పెట్రోలింగ్ నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం మల్లేపల్లిలోని ఉర్దు మీడియం

మిగతా 2లో

# రక్తదానం మానవత్వానికి ప్రతీక

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని, ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు నిలిపే దివ్య ఔషధమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద క్యూసీసీఏ ఛైర్మన్, జీడిమెట్ల గ్రేస్ కాస్పల్ చర్చ్ పాస్టర్ శౌరి బోల్లేదు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 16వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు

మిగతా 2లో

# కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం



**మొదటి పేజీ తరువాయి :**పరిధిలోని దాదాపు 20 డివిజన్లలో అభివృాఎద్ధి పనులను ప్రారంభించారు. తాగునీటి అవసరాలు తీర్చేలా.. వేసవి సమీపిస్తున్న వేళ ఆయా డివిజన్ల పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు కిషన్ రెడ్డి కృాఎషి చేశారు. తన ఎంపీ ల్యాడ్స్ తోపాటు సీఎస్ఆర్, కేంద్ర ప్రభుత్వ నిధులతో పవర్ బోర్లు, వాటర్ లైన్లు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని డివిజన్లలో సిటిజన్స్ రోజూ వ్యాయామం చేసేందుకు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఆయా డివిజన్లలో నిర్మించిన కమ్యూనిటీ హాల్స్ ఓపెన్ చేశారు. ఒకే రోజు దాదావు 30కి పైగా ప్రోగ్రామ్స్ కు హాజరై ప్రారంభోత్సవాలు చేశారు. తాగునీటిపై ప్రభుత్వం దృాఎష్టి పెట్టాలి వేసవి సమీపిస్తున్న వేళ.. రాష్ట్ర ప్రభుత్వం నగరంలోని ప్రజల తాగునీటి అవసరాలపై



దృాఎష్టి పెట్టాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఇప్పటికే బెంగళూరులో తాగునీటికి కటకట ఎదురవుతున్న వేళ.. హైదరాబాద్ జంట నగరాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైటెక్ సిటీని అభివృాఎద్ధి చేస్తున్నామని చెబుతూ.. బస్తీ ప్రజల అవసరాలు తీర్చలేదని మండిపడ్డారు. కనీసం రోడ్లు, నీటి వసతి, డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ సర్కారైనా.. బస్తీవాసుల బాధలు తీర్చాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా టీచర్లు పాఠాలను బోధించాలి

**మొదటి పేజీ తరువాయి :**ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌తో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి,పిల్లలతో ప్రత్యేకంగా జిల్లా కలెక్టరు ఎంతో ముచ్చటగా స్పందించారు. విద్యార్థులు పాఠాలను చదువుతున్న తీరును గమనించారు. టెక్స్ట్ బుక్‌లో విద్యార్థులు చదివిన దానిని కలెక్టరు విని పాఠం అర్థం అయిందా అని అడిగితె లుసుకున్నారు. విద్యార్థులకు చదవిడం, రాయడంతోపాటు టెక్స్ట్ బుక్‌లోని పాఠాలను విద్యార్థులు అర్థం చేసుకునేలా టీచర్లు విద్యా బోధన చేయాలన్నారు. నాంపల్లి నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ని నిధులు మంజూరయ్యాయి, ఏంతమేరకు ఖర్చు చేశారు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వివరాలు,అందుకు తగిన కారణాలతో తగిన నివేదికను ఇవ్వాలని డి.ఈ.ఓ. ఆర్. రోహిణిని ఆదేశించారు. అనంతరం ఏమ్మెల్యే మాజిద్ హుస్సేన్ పాఠశాల అభివృద్ధికి ఏ.సి.డి.పి. నిధులు మంజూరు చేయడం జరిగిందని, పాఠశాలలో ఇంకా కొన్ని మరమ్మతు పనులు చేపట్టవల్సి ఉందని, రాత్రి వేళల్లో పాఠశాలలో కొందరు తలుపులను పగులగొట్టి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అందుకు కలెక్టర్ వెంటనే స్పందించి, పోలీసులకు ఫిర్యాదు చేయాలని డిప్యూటీ ఈ.ఓ.బి. వేంకటేశ్వర్లును ఆదేశించడమేగాక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని సి.సి. కెమెరాలద్వారా గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని,స్థానిక పోలీసులు రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించి,వారిమీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏమ్మెల్యే, డి.ఈ.ఓ.,డిప్యూటీ ఈ.ఓ., కార్పొరేటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విఎన్ఆర్ విజేఐఈటి సింటిలేషన్స్ 2కె24 పేరిట సాంస్కృతిక ఉత్సవాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజీ కళాశాలలో గురువారం విజేఐఈటి సింటిలేషన్స్ 2కె24 పేరిట సాంస్కృాఎతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు చలనచిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ, తెలుగు చలనచిత్ర నటులు శివాజీ రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న సహజమైన నైపుణ్యాలను సానపెట్టుకుంటూ తగిన వృాఎత్తిని ఎంచుకొని జీవితాన్ని ఆస్వాదించాలని సూచించారు. పట్టుదల, తగిన నైపుణ్యం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. అనంతరం కళాశాల ప్రధానాధ్యాపకులు సిడి నాయుడు, సంచాలకులు బి చెన్నకేశవరావు లు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ



మూడు రోజుల వేడుక ఆటవిడుపు లాంటిదని, బాధ్యతాయుతంగా ఉంటూనే ఈ మూడు రోజులు వివిధ పోటీల్లోనూ ఆటపాటలతో సేద తీరాలని సూచించారు. అనంతరం వై పద్మ సాయి ప్రస్తుత విద్యా సంవత్సరంలో వివిధ విద్యార్థి కూటములు వాటి సభ్యులు సాధించిన విజయాలను విశేషాలను ఊటంకిస్తూ వార్షిక నివేదికను వివరించారు. ఇటీవల కళాశాలలోనే అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొన్న వివిధ క్రీడా కార్యక్రమాల విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా సంగీతం నృాఎత్యం, సాహిత్యం, చిత్రలేఖనం, వంటి పోటీలను విద్యార్థి కూటములు నిర్వహించగా వివిధ కళాశాలల నుంచి వచ్చే విద్యార్థులు పాల్గొననున్నారని, ప్రముఖ గాయని



గాయకులు హరిచరణ్, రమ్య బెహరా, బ్యాండ్ ఎలిజియం ద్వారా దిని కల్వ, ఈడీఎం కళాకారులు విద్యార్థులను తమ సంగీతంతో ఉర్రూతలూగించనున్నారని నిర్వాహకులు తెలిపారు.

# రక్తదానం మానవత్వానికి ప్రతీక

**మొదటి పేజీ తరువాయి :**గ్రేస్ గాస్పల్ చర్చ్ ఆవరణలో నిర్వహించే రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని, రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారిని కాపాడడమే కాకుండా రక్తదానం చేసిన వ్యక్తి ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా, పాస్టర్ స్మిత్ బాబు, పాస్టర్ ధర్మ రాజు తదితరులు పాల్గొనారు.

# నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టరు గురువారం నాంపల్లిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా స్థానిక ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌తోకల్సి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ఆసుపత్రిలో వైద్యుల భర్తీ,పరికరాల ఏర్పాటు,సౌకర్యాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, ఏరియా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవల గురించి గర్భిణీలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రి డాక్టర్లు బాగా పనిచేస్తున్నారని, భవిష్యత్తులోకూడా ఇలాగే మరింత మెరుగైన వైద్య సేవలు రోగులకు అందించాలని ఆయన సూచించారు.పడకలస్థాయి ఆప్‌గ్రేడ్ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల భర్తీకి, ఆసుపత్రికి కావల్సిన పరికరాల కొనుగోలుకోసం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రికి వైట్ వాష్ చేయాలని, డ్రైనేజీ సరిగ్గా ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్,కార్పొరేటర్,డి.సి.హెచ్.ఎస్. డా. సునీత, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పి. సునీత, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కాస్మోటిక్స్ వస్తువులను అమ్ముతున్న నిందితుడిని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు,ఈస్ట్ జోన్ టీమ్ పోలీసులు సంయుక్తంగా షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ కాస్మోటిక్స్ అమ్ముతున్నట్లు సమాచారం లభించడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకిదిగి నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు నాలుగు లక్షలకుపైగా కాస్మోటిక్స్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అహ్మద్ లాస్కర్ (37)బేగంబజార్‌లోని ఆర్.కె.ప్లాజాలో “07 స్టార్స్ కాస్మోటిక్స్ ” పేరుతో ప్రత్యేకంగా దుకాణంను తెరిచి,న కిలీ కాస్మోటిక్స్ వస్తువులను అమ్ముతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, నిందితుడి దుకాణంపై తమ పోలీసులు దాడిచేసి,దుకాణం యాజమానిని పట్టుకుని,విచారణ నిమిత్తం అతన్ని షాహినాయత్‌గంజ్ పోలీసులకు అప్పగించడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసు అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఏ. నాగార్జున,ఎస్.ఐ.లు కవిఉద్దీన్,పి. నాగరాజుతోపాటు ఈస్ట్ జోన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# రఘువీర్‌కు కీర్తి పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సాహిత్యం లో చిరకాలంగా సేవలందిస్తున్న కవి, రచయిత, విమర్శలు ఐన ఎన్వీ రఘువీర్ ప్రతాప్, అటవీశాఖ పర్యవేక్షణాధికారి కి ప్రతిష్టాత్మకమైన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారాన్ని గజల్ ప్రక్రియలో ప్రకటించింది. ఈ విషయాన్ని తెలుగు యూనివర్సిటీ రిజిస్టార్ బట్టు రామ్ మూర్తి ప్రకటించారు. ఈ నెల 20 వ తేదిన నాంపల్లి తెలుగు విశ్వవిధ్యాలయ ఆడిటోరియంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ చేతులమీదుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు.రఘువీర్ అక్షరమంటే అవ్యాజమైన అనురాగం.. వాదాలు, వివాదాలు, ఉద్యమాలు లేని సలక్షణమైన అక్షర ప్రేమికులు.. మానవీయతా అంశం కవిత్వానికి మూలదినుసని నమ్ముతారు.. తండ్రి ప్రభావం తొలినాళ్లలో సాహిత్యంపై అభిలాషను పెంచింది.. ప్రముఖ కవులు సినారె, ఆచార్య గోపి తదితరుల ప్రభావంతో తన భావాలను అక్షరీకరించడంలో తొందరగానే సఫలీకృతులైనట్లు రఘువీర్ పేర్కొన్నారు.

## ' ఉమెన్ ఎచీవర్స్ అవార్డ్సు ' అందుకున్నవారు వీరే..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : టి.చికిత,కుడుముల లోకేశ్వరి (స్పోర్ట్స్), డా.ముక్తేవి భారతి, దేవనపల్లివీణావాణి,సురియా జబీన్ (సాహిత్యం), డా.సరోజ బండా(విద్య.పాఠ్యప్రణాళిక),బీనీ కేశవరావు (హస్తకళలు), గుర్రాల సరోజా,జమీలా నిశాత్(సామాజిక సేవ), అరిపిన జయలక్ష్మి(స్పెషల్ క్యాటగిరీ),భాగ్యలక్ష్మిప్రొ.అరుణ భిక్షు(నృత్యం),సునీల(పేరిణి నృత్యం), బండి రాములమ్మ, గొరిగె నీల(బోనాల కోలాటం), మట్టాడి సారవ్వ(డప్పు),సీహెచ్ పుష్ప (సేంద్రీయ వ్యవసాయం), లఖమ్మ కమ్యూనిటీ కిచెన్(మహి ళాపారిశ్రామికవేత్త),శక్తిటీం దక్షిణ మధ్య రైల్వే ఉమెన్ ఆర్‌పీ ఎఫ్(మమిళారక్షణ)..వీరకి ఉమెన్ ఎచీవర్స్ అవార్డ్సు ప్రదానం చేసారు. మహి ళాశిశుసంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఈసభలో మంత్రి సీతక్క హాజరై ఈ అవార్డ్సును ప్రదానం చేసారు. రూ.లక్ష నగదు పారితో షకం అందించారు.

## దాతల సహకారంతో వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం




దుండిగల్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా, పాపన్నపేట ధూలా తండాకు చెందిన మెగావత్ దేవిలి జయరాం నాయక్ కుమారుడు ప్రవీణ్, నిజామాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ (వైద్య) విద్యార్థినికి దాతలు విద్యుత్ శాఖ వారు, డిఈ శ్రీనివాస్ రూ. 10,000,
లింగ రావు రూ. 15,000 సహకారంతో మొత్తం రూ. 25,000 ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ ఎం.బీ.బీ.ఎస్ పూర్తి అయ్యేంతవరకు శ్రీనివాస్, లింగ రావులు ఆర్థికంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారని తెలిపారు. గతంలో మొదటి సంవత్సరం గాను శ్రీనివాస్, లింగ రావు సహకారంతో రూ. 20,000 ఆర్థిక సహాయం అందించామన్నారు. రెండో సంవత్సరం సంబంధించిన రూ. 25,000 దాతల చేతుల మీదుగా వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందించామని తెలిపారు.

# గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి ముఖ్యం

- అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో - ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆటలలో గెలువు, ఓటమిలను సమానంగా స్వీకరించాలని, ఎప్పుడూ ఓటమికి కుంగిపోకూడదని ప్రముఖ శిక్షకుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ ఉద్బోధించారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాల యం,హైదరాబాద్ 'గస్టో- 2024' పేరిట నిర్వహిస్తున్న అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలను గురువారం ఆయన క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగపురి రమేష్ మాట్లాడుతూ, ఐక్యత, క్రీడాస్ఫూర్తి, దృఏఢత్వం వంటి లక్షణాలను పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆయా పోటీలలో అత్యుత్తను ప్రదర్శన ఇవ్వడానికి కృఏషి చేయాలని, క్రీడల యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించాలంటూ క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా ఆయా వ్యక్తులు సమాజంలో ఎలా కలిసిపోవాలో, జట్టులో సమర్థవంతంగా ఎలా పనిచేయాలో నేర్చుకుంటారని చెప్పారు. అభ్యాసం చేసేటప్పుడూ, పోటీ పడేటప్పుడు, రెండు సందర్భాలలోనూ క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరించారు. వినూత్న ఆలోచనలతో పాటు క్రీడల వల్ల ఒనగూరే బహుముఖ ప్రయోజనాలను రిమేష్ వివరించారు. మానసిక ఉల్లాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యతను సభాధ్యక్షత వహించిన గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీఏసీఎస్ఆర్ వర్మ నివరించారు, క్రీడల పట్ల ఉత్సాహం, నిబద్ధతతో గస్టోలో పాల్గొంటున్న క్రీడాకారులను స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి అభినందించారు. మూడు రోజుల పోటీల గురించి స్పోర్ట్స్ మేనేజర్ తపస్వి వివరించారు. ఈ టోర్నమెంట్ క్రికెట్, వాలీబాల్,టేబుల్ టెన్నిస్,ఫుట్బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, వెస్, బాస్కెట్బాల్ వంటి వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని దాదావు 26 కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన జట్టు వివిధ పోటీలలో పాల్గొంటున్నాయి. గస్టోలో పాల్గొనే వారిలో అథ్లెటిసిజం, క్రీడా నైపుణ్యం, ఐక్యతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు శుక్రవారంతో ముగియనున్నాయి.

# పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజలకు మరింత చేరువ : హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహిళ ఓటర్లను ప్రభావితం చేసి, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తెలియజేసి, పార్లమెంటు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృఏషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గంగుల అంజలి యాదవ్ కు సూచించారు. తెలంగాణ ప్రదేశ్ మహిళా సేవాదళ్ సెక్రటరీగా, సేవాదళ్ నల్గొండ పార్లమెంట్ ఇంచార్జీగా నియమితులైన గంగుల అంజలి యాదవ్ గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రేవంత్ రెడ్డి తనదైన దూకుడు కొనసాగిస్తున్నారని, పలు విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటూ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజలకు మరంత చేరువ అవుతున్నారని, ఇచ్చిన మాట ప్రకారం మిగతా హామీలు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా తప్పకుండా అమలు చేస్తారని అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సజీవ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనకు పెన్నులపై ఉన్న మక్కువతో ఒక భారీ బాల్ పెన్ తయారు చేసిన తెలంగాణా వాసి



హైదరాబాద్, మేజర్ న్యూస్; నిజామాబాద్‌కు చెందిన ఆచార్య మాకునూరి శ్రీనివాస తన అద్భుతమైన నైపుణ్యం, సృజ నాత్మ కతతో చరిత్రలో తనదంటూ ఒక చెరగని ముద్రను వేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన బాల్ పెన్ తయారు చేసి రికార్డులు బద్దలు కొట్టారు. 5.5 మీటర్ల ఎత్తుతో, 37.2 కిలోల బరువుండే ఈ ఊహాతీతమైన పెన్ కేవలం ఇంజినీరింగ్ ప్రజ్ఞ మాత్రమే కాదు. భారతీయ పురాణాల చిత్రాలు సొంపుగా చెక్కబడిన అత్యద్భుతమైన కాన్వాస్ కూడా. ఈ అసాధారణ కలం ఏలా తయారైందో తెలుసుకునేందుకు సోమవారం, మార్చి 18వ తారీఖున ప్రసారం కాబోతున్న 'ఓఎంజి! యే మేరా ఇండియా' కార్యక్రమం చూడండి, కేవలం హిస్టరీ టీవీ 18లో. ఒక కొత్త ఒరవడిని సృఏష్టిస్తూ తన పదో సీజన్ని చేరుకున్న ఈ ఫ్యాక్చువల్ ఎంటర్టైన్మెంట్ షో ప్రతి సోమవారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతుంది. తమ అసమానమైన ప్రతిభతో, వింత అభిరుచులతో, సమాజాన్ని ప్రభావితం చేస్తూ, సాంకేతిక అద్భుతాలను సృఏష్టిస్తున్న అబ్బురపరిచే, ఆహా అనిపించే వ్యక్తుల కథలను వీక్షకులకు అందిస్తూ తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటోంది.శ్రీనివాస తయారు చేసిన పెన్, సాంప్రదాయ కళని, అధునాతన ఆవిష్కరణాలతో మేళవించాలనే ఆయన పట్టుదలకు చిహ్నాం. అద్భుతమైన కథనాలు, సాంస్కృఏతిక ప్రాముఖ్యత ఉన్న భారతీయ పురాణాల చిత్రాలను ఈ పెన్పై చెక్కారు. ఆచార్య మాకునూరి శ్రీనివాస సాధించిన విజయం ప్రపంచం మొత్తం గుర్తించింది, ప్రశంసించింది. రోజువారీ వస్తువులలో కూడా ఎన్నో ఆవిష్కరణలు చేయవచ్చని చెప్పడానికి ఈ గుర్తింపు ఒక ఉదాహరణ. ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన ఈ బాల్ పెన్, ప్రయోజనకరమైన కళాత్మకతకి, పురాణ కథావ్యాప్తికి మధ్య ఒక వారధి లాంటిది. ఆ పెన్ను చూసిన వారందరిపైనా అదొక చెరగని ముద్ర వేస్తుంది. ఈ భారీ పెన్ రాబోయే కొన్ని తరాల కోసం చెరిగిపోని భారత పురాణాలను ఎలా సృఏష్టించిందో తెలుసుకోవడానికి తప్పక చూడండి.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ లో నూతనంగా నిర్మించిన షెడ్డు ను గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డిలతో. కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృఏష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, కోశాధికారి జి.రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శులు మూర్తి, ప్రచార కార్యదర్శి బి.శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గసభ్యులు, స్థానిక నాయకులు కామేశ్వర రావు, రాజేశ్వర రావు, ఏ హెచ్ ఖాన్, బోయిని శంకర్, గుమ్మడి జంపాల్ రెడ్డి, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్. మధగాని బాలిశెట్టి గౌడ్, మాధవి లా కూతురు శ్వేతా మదగాని ఆస్ట్రేలియాలో మరణించిన విషయం. తెలుసుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గురువారం ఏఎస్ రావు నగర్ లోని బృఏందావన్ కాలనీ బాలిశెట్టి ఇంటికి వచ్చి పరామర్శించారు.పరామర్శించిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు కె. రమేష్ యాదవ్,ఏనుగు సీతారాం రెడ్డి, విద్యాసాగర్ చారి,శరత్ చంద్ర, తెలు నాగరాజు, పరికిబండ సందీప్,సోమేశ్వర్ నాయుడు లు ఉన్నారు.

# ఘనంగా పద్మశాలి మహిళా దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్; గ్రేటర్ హైదరాబాద్ – కొండాపూర్ లోని శ్రీ గౌతమ్ గ్రామర్ హైస్కూల్ లో హైటెక్ సిటీ పద్మశాలి సంఘం మహిళా విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి సభాధ్యక్షులుగా శ్రీదేవి వైద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిధి హెచ్.సి.పి.ఎస్ అధ్యక్షులు గంజి శ్రీనివాస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల కష్టానికి గుర్తింపుగా ఈ ప్రత్యేక దినోత్సవం నిర్వహించుకుంటున్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి వుట్టుకొచ్చింది. ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేశారు. ఆ పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గంజి అనురాధ, మ్యారేజ్ బ్యూరో ఇంచార్జ్ సిల్వేరి శోభ, ప్రచార కార్యదర్శి తాటి విజయలక్ష్మి, మహిళా గౌరవ కమిటీ సభ్యులు. కమిటీ గౌరవ అధ్యక్షులు మేర్వ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గంజి వర్రపసాద్, ముఖ్య సలహాదారులు బొల్లి కృూఎష్ణహరి, పండాల నరసింహులు, న్యాయ సలహాదారులు అనిల్ వైద్య, ఆర్థిక సలహాదారులు గంజి సాయి కృూఎష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి గద్దె శ్రీనివాస్, ప్రచారం మీడియాకార్యదర్శి గడ్డం సురేష్, వేణు,తాటి శ్రీనివాస్, జన్ను దేవేందర్, గంజి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య దీక్ష



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దృూఎడ సంకల్పం వుంటే అసాధ్యం కానిది ఏదీ లేదనీ లక్ష్య సాధన కు దీక్షతో కృూఎషి చేస్తే సాధించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నివుణులు బీ.వీ. పట్టాభిరామ్ అన్నారు. హైదరాబాద్ మేజిషియన్స్, జోషి మేజిక్ అకాడెమీ సంయుక్త నిర్వహణ లో కోదండ రామ ఆలయ ప్రాంగణం వద్ద ఇటీవల కళ్ళకు గంతలు కట్టుకొని మోటార్ సైకిళ్ళు పై హైదరాబాద్ నుంచి అయోధ్యకు 1600 కిలోమీటర్స్ విజయవంతం గా ప్రయాణం చేసిన మారుతి జోషి, జీ.రామకృూఎష్ణ లకు అభినందన సత్కారం జరిగింది. అతిథిగా పట్టాభిరామ్ పాల్గొని వారిని సత్కరించి మాట్లాడారు సాహసోపేత నిర్ణయం తీసుకొని ఇరువురూ కళ్ళ గంతలు కట్టుకొని అరుదైన ఫీట్ చేశారని అభినందించారు బాల సాహిత్య రచయిత మేజిక్ చాప్లిన్ చొక్కవు రమణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఫిబ్రవరి 23 న చిన్న జీయ్యర్ స్వామి ఆశీస్సులతో ఆరంభమైన వీరి యాత్ర మార్చి 3 వ తేదీ ముగిసిందని మొత్తం పది రోజుల వ్యవధిలో హైదరాబాద్ నుంచి అయోధ్య చేరారని తెలిపారు. యాత్రికులు రామ కృూఎష్ణ జోషి లు మాట్లాడుతూ మార్గ మధ్యంలో ఎందరో తమకు స్వాగతం పలికారని పార్లమెంట్ సభ్యులు లల్లు సింగ్, వీ.హెచ్.పీ నాయకులు శివదాస్ సింగ్ తదితరులు తమను అభినందించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అధ్యాత్మిక వేత్త లక్ష్మి నాధా చార్యులు హాజరు అయ్యారు. త్రివుర సుందరి, వీ.అదినాధ్,విశ్వనాథ్ జోషి, ఆంజనేయులు,జయదేవ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలుగు లోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద షాపూర్ నగర్ క్యాపిటల్ డిగ్రీ, పిజి కాలేజ్ చైర్మన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన సుమారు 19 మంది విద్యార్థులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్లో తెలంగాణ ల్యాక్రసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి రాష్ట్రీయ స్థాయి ల్యాక్రసీ వర్క్ షాప్ అండ్ శిక్షణ కార్యక్రమం ల్యాక్రసీ ఆట విధానాన్ని ఎమ్మెల్యేకి తెలియజేసి ల్యాక్రసీ క్రీడను ఆదరించాలని కోరారు. అదేవిధంగా ఈనెల 26వ తేదీన ఢిల్లీలోని ఆగ్రా వద్ద నిర్వహించే జాతీయస్థాయి చాంపియన్షిప్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరగా దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద జాతీయస్థాయి ల్యాక్రసీ ఛాంపియన్షిప్ కు కుత్బుల్లాపూర్ కు చెందిన 19 మంది క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయమని, క్రీడాకారులను ప్రోత్సహించడంలో నా వంతు



సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అర్హత సాధించి జాతీయస్థాయికి అర్హత సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలు పక్కా అమలు : కొప్పిశెట్టి దినేష్ కుమార్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలని చూరగొంటున్నారని కొప్పిశెట్టి దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం టీపీసీసీ జనరల్ సెక్రటరీ, స్పోక్స్ పర్సన్ అద్దంకి దయాకర్ ను తన నివాసంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడైన వేమ్ నరేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్లో పార్టీ బలోపేతానికి కృూఎషి చేయాలని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా తయారు చేసి, ప్రభుత్వ పథకాల అమలును ప్రజలలోకి తీసుకువెళ్లాలని వేం నరేందర్ రెడ్డి సూచించడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వేముల సత్యం



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వేముల సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వుష్పగుచ్ఛం అందజేసి, సాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిఎం రేవంతడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే దిశగా ప్రతి ఒక్కరు కృూఎషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలువునిచ్చారు. అనంతరం కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ను కలిసి కాంగ్రెస్ పార్టీ గెలువుకొరకు కృూఎషి చేస్తానని వేముల సత్యం హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిన అల్లాపూర్ డివిజన్ యువ నాయకుడు వేముల సత్యం



## నాలుగో తరగతి ఉద్యోగులకు 50 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి

### వేతన సవరణ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎం శివశంకర్‌ను కలిసిన నేతలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం వేతన సవరణ సంఘం కు విన్నవించింది. పెరిగిన ధరలు, జీవన వ్యయం దృూఎష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతన సవరణ సంఘం నాలుగో తరగతి ఉద్యోగులకు బేసిక్ పే రూ.35 వేలు ఉండేటట్లు చూడాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తదితరుల నేతృూ ఎత్వంలోని ప్రతినిధి బృూఎందం గురువారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్ ఎన్.శివశంకర్ ను కలిసి నాలుగో తరగతి ఉద్యోగుల ప్రతిపాదనలు అందచేశారు.



నాలుగో తరగతి ఉద్యోగులకు 51 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ పెంచాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు దర్శా నాయక్, ఖాదర్ బిన్ హాసన్ , కే. ధన్ రాజ్, బి.రాజేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

▶▶ శాంతి భద్రతల పరిరక్షణలో కాలనీల వాసులు సహకరించాలి ▶▶ పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలి ▶▶ వనస్థలిపురం సి.ఐ అశోక్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఒక్క సిసి కెమెరా వంద పోలీసులతో సమానమని, అందుకోసం కాలనీలు, ఇంటి ఆవరణలో సిసి కెమెరాల ఎంతో అవసరమని వనస్థలిపురం సి.ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. కాలనీలలో శాంతి బ(భ)ద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని ఆయన సూచించారు. హయత్‌నగర్ డివిజన్‌లోని కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సి.ఐ అశోక్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కాలనీలలో సిసి కెమెరాల ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు కృసి చేయాలన్నారు. కాలనీలలో సిసి కెమెరాల అవసరం ఎంతో ముఖ్యమన్నారు. కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు, ప్రజల రక్షణకు దొంగతనాలు అరికట్టడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయో గపడతాయన్నారు. వ్యక్తుల కదలికలను పరిశీలించడానికి ఏదైనా నేరం జరిగినపుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఒక్కో సిసి కెమెరా వంద మంది సిబ్బంది నేత్రాలతో సమానమన్నారు. కమలానగర్‌లో సిసి కెమెరాల ఏర్పాటు కోసం గతంలో ఎంపి నిధుల నుంచి నిధులు మంజూరయ్యాయని కాలనీలో పూర్తిస్థాయిలో సిసి కెమెరాల కోసం మరికొన్ని నిధులు అవసరం అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందజే స్తానని కార్పోరేటర్ హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఏడుకొండలు, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కాలనీ అధ్యక్షులు టివి రావు, మాజీ అధ్యక్షులు జక్కిడి రాజ్‌కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్లేనిగల్స్ అవేర్ హాస్పిటల్‌లో ప్రపంచ కిడ్నీ దినోత్సవ అవగాహన సదస్సు

- థీమ్ - కిడ్నీ హెల్త్ ఫర్ ఆల్ - జీవనశైలి మార్పుతో కిడ్నీ వ్యాధిని అరికట్టవచ్చు-డాక్టర్ కరుణాకర్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :గ్లేనిగల్స్ అవేర్ హాస్పిటల్, ఎల్బి నగర్ నందు కిడ్నీ ఆరోగ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని జరువుకుంటునట్లు సి ఓ డి డాక్టర్ కర్ణాకర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా, కిడ్నీ స్టోన్స్, ప్రోస్టేట్ సమస్యలు, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, క్రానిక్ కిడ్నీ వ్యాధులు మరియు జెనిటో– యూరినరీ క్యాన్సర్ వంటి కిడ్నీ వ్యాధుల ప్రమాద కారకాల గురించి డాక్టర్లు వివరించారు.
సాధారణ వ్యాయామాలు, తగినంత త్రాగు నీరు తీసుకోవడం, మద్యపానం మరియు ధూమపానం మానేయడం వంటి జీవనశైలి మార్పుల వలన వ్యాధిని అరికట్టవచ్చని పేర్కొన్నారు.గ్లేనిగల్స్ అవేర్ హాస్పిటల్ లో నెఫ్రాలజీ మరియు యూరాలజీ విభాగాలు అనుభవజ్ఞులైన వైద్యులతో పాటు ఇతర సహాయక విభాగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మూత్రపిండం లోని రాళ్ళు, ప్రోస్టేట్ సమస్యలు మరియు సర్జరీల కోసం అధునాతన హోల్మియం లేజర్ పరికరాల తో పాటు అనుభవజ్ఞులైన డాక్టర్లు మా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (సి కే డి) రోగులకు డయాలసిస్ చికిత్స మరియు కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స (లైవ్ మరియు కెడావర్) సౌకర్యం ఉందన్నారు.డయాబెటిక్, హైపర్ టెన్సివ్ మరియు ఇతర రోగులు,



మూత్రపిండాల ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించడం కోసం 'కిడ్నీ హెల్త్ ప్యాకేజీ' చేయించుకోవాలని వారు సూచించారు.
ఈ సందర్భంగా అందరికీ అందుబాటులో ఉండేలా రూ.999/– తో సమగ్ర 'కిడ్నీ హెల్త్ ప్యాకేజీ'ని ప్రారంభిస్తున్నట్లు డాక్టర్లు పేర్కొన్నారు. అవగాహన సదస్సులో యూరాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ వూల, డాక్టర్ వేణు కుమార్ ,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ప్రభుచరన్ లు పాల్గొన్నారు.

# మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరి

- అపోలో హెల్త్ లైఫ్ స్టైల్ లిమిటెడ్ సీఈవో శ్రీరామ్ అయ్యర్ - మలేషియన్ టౌన్‌షిప్‌లో మాస్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరని అపోలో హెల్త్ లైఫ్ స్టైల్ లిమిటెడ్ సీఈవో శ్రీరామ్ అయ్యర్ తెలిపారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్నివురస్కరించుకొని అపోలో హెల్త్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ (ఏహెచ్‌ఎల్‌ఎల్) అనుబంధ సంస్థ అపోలో డయాలసిస్ క్లినిక్‌లు కూకట్‌పల్లిలోని మలేషియన్ టౌన్‌షిప్‌లో గురువారం నిర్వహించినమాస్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచితంగా స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో అనేక మంది బ్లడ్ సీరమ్ క్రియేటినిన్ పరీక్షలు చేయించుకున్నారు. అపోలో డయాలసిస్ క్లినిక్‌లు దేశంలోని వందకు పైగా ప్రదేశాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించింది. నెఫ్రాలజిస్ట్ చర్చలు, వాకథాన్‌లతో సహా అనేక ఇతర కార్యకలాపాలు నిర్వహించారు. ఈ క్యాంపుల్లో రెండు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపోలో హెల్త్ లైఫ్ స్టైల్ లిమిటెడ్ సీఈవో శ్రీరామ్ అయ్యర్ మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధుల సంరక్షణపై దృష్టి సారించాలన్నారు. అపోలో డయాలసిస్ 130 పైగా క్లినిక్‌లతో మూత్రపిండాల సమస్యలకు అత్యుత్తమ కేర్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన నెఫ్రాలజిస్టులు, నివుణులైన సాంకేతిక నివుణులు అపోలో సొంతమన్నారు.
ఈ సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్‌లు సీవోవో సుధాకర రావు మాట్లాడుతూ మూత్రపిండాల వైఫల్యం ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య అన్నారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో అకాల మరణానికి ఇది కారణం కాకూడదన్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం.. భారతదేశంలో సంవత్సరానికి దాదావు 220,000 మంది రోగులు ఎండ్ స్టేజ్ మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారని చెప్పారు. దీంతో 34 మిలియన్ల చికిత్స సెషన్ల అదనవు వార్షిక డయాలసిస్ డిమాండ్ ఏర్పడుతుందన్నారు. ఇప్పుడు ఉన్న దాదావు 5,000 డయాలసిస్ కేంద్రాలు, దాదావు3,340 మంది నెఫ్రాలజిస్టులు డయాలసిస్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి సరిపోవడం లేదన్నారు.ఈ సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్‌లు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యక్తులు, సంఘాలు, విధాన రూపకర్తలకు సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించడం ప్రపంచ కిడ్నీ దినోత్సవం లక్ష్యమన్నారు. ఆరోగ్యకర జీవన విధానం, వ్యాయామం, సమతుల్య ఆహారం వంటి ప్రోత్సహించడం ద్వారా మూత్రపిండాల సమస్యలను తగ్గించవచ్చన్నారు. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఎండ్–స్టేజ్లో ఉన్న వారికి సమగ్ర సంరక్షణ అవసరమన్నారు. సమయానుకూల స్పందనతో మూత్రపిండాల పనితీరు మరింత క్షీణించకుండా నిరోధించవచ్చని చెప్పారు. హెమోడయాలసిస్ లేదా పెరిటోనియల్ డయాలసిస్ వంటి నిరంతర చికిత్సలను అందించడంలో బాగా అమర్చిన డయాలసిస్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేర్ డెలివరీలో ప్రాంప్ట్‌నెస్, సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా చివరి దశ మూత్రపిండ వ్యాధితో ఉన్న వ్యక్తుల జీవన నాణ్యతను, ఫలితాలను మెరుగుపరచగలమని తెలిపారు.అపోలో డయాలసిస్ క్లినిక్‌ల గురించిఅపోలో డయాలసిస్ క్లినిక్‌లు భారతదేశంలోని ప్రముఖ డయాలసిస్ సర్వీస్ నెట్‌వర్క్‌లో ఒకటి. ఇది అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన నెఫ్రాలజిస్టులు, శిక్షణ పొందిన,నివుణులైన సాంకేతిక నివుణుల ట్రాక్ రికార్డ్‌తో ప్రపంచ స్థాయి డయాలసిస్ సౌకర్యాలను అందిస్తుంది. కంపెనీ 2010లో స్వతంత్ర కేంద్రాలతో భారతీయ డయాలసిస్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. మొత్తం పరిశ్రమను మార్చే లక్ష్యంతో రోగులకు అత్యుత్తమ మెడికేర్‌ను అందిస్తుంది. హెమోడ యాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్, పీడియాట్రిక్ డయాలసిస్, కిడ్నీ మార్పిడి సేవలతో కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు అవసరమైన పూర్తి స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :తల్లిదండ్రులు పిల్లలను లింగ వివక్ష లేకుండా పెంచాలని... అప్పుడే వారు ఉన్నత స్థాయికి వెళ్తారని స్త్రీ శిశు సంక్షేమ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మహిళా శిశు సంక్షేమ, సీనియర్ సిటీజన్స్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంత్రి సీతక్కతో పాటు మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ పాటు పలువురు మహిళ అధికారిణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ఇటీవల కాలంలో మహిళల్లో చాలా మంది రక్త హీనతతో బాధపడుతున్నారని... పౌష్టికాహారం లోపం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి అంగన్వాడీలలో పిల్లలకు నర్సరీ క్లాస్ లను కూడా ప్రారంభిస్తామన్నారు. నగరంలో వలస కూలీలు ఉండే ప్రాంతాల్లో అంగన్వాడీ మొబైల్ క్యాంటీన్ లను ఏర్పాటు చేసి , వారి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినిలకు శ్యానిటరీ న్యాప్కిన్ కిట్స్ లను అందిస్తామన్నారు. 90 రోజుల్లో తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తుందని... రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను అమలు చేసి , ప్రజలకు చేరువవుతామని పేర్కొన్నారు. ఆదివాసీ బిడ్డగా విప్లవ ఉద్యమంలోకి వెళ్లి గన్ను పట్టానని... ఉద్యమం నుండి బయటకు వచ్చాక ప్రజాసేవ చేసేందుకు తనకు ఈ అవకాశం దక్కడం గర్వంగా ఉందన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించిన మంత్రి... వారికి లక్షల రూపాయల నగదు ప్రోత్సాహకంతో సత్కరించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారిణి వేసిన దరువుకు దివ్యంగురాలు అయిన భాగ్య అనే విద్యార్థి తో కలిసి మంత్రి డ్యాన్స్ చేశారు.

# బీదల బస్తీ పెద్దలకు ఘన సన్మానం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ లోని బీదల బస్తీలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో బస్తీ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలో 'రేణుకా ఎల్లమ్మ దేవాలయం, బీదలబస్తీ' అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన నందారం సీతారాం మాదిగ, మరియు బస్తీ పెద్దలైన జిఎం మల్లేశం, శేషగిరి రావు, సత్యనారాయణ తదితరులను ఘనంగా సన్మానించారు. ఇటీవల బస్తీలో జరిగిన నూతన కమిటీ ఎన్నిక, మరియు సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నియోజకవర్గ స్థాయి సదస్సును విజయవంతం చేయడంతో పాటుగా సామాజిక న్యాయం కోసం మందకృష్ణ మాదిగ ఉద్యమానికి అండదండలు అందించడం, ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతికి పాటుపడడంలో బీదల బస్తీ పెద్దల కృషి అభినందనీయం అని గుర్తు చేసారు. మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో ఇదే ఐక్యత, ఇదే సామాజిక స్పృహ నిరంతరం ఇంకా బలంగా కొనసాగాలని ఆశిస్తూ, ఆకాంక్షిస్తున్నానని మంథని సామ్యెల్ మాదిగ, జాతీయ నాయకులు (ఎంఎస్‌పి) తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## ఆయుధంతో విన్యాసాలు చేసిన రౌడీ షీటర్ అరెస్ట్

### ఆమ్స్ యాక్ట్‌లో కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. జన్మదిన వేడుకల్లోఆయుదంతో విన్యాసాలు చేసిన రౌడీ షీటర్‌ను బోరబండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పీఎస్ పరిధిలోని శ్రీరాంనగర్‌కు చెందిన రౌడీ షీటర్ అబ్దుల్ అమీర్ తన జన్మదినమును పురస్కరించుకొని ఈ నెల 10న ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయుదంతో విన్యాసాలు చేస్తు సంబురాలు చేసుకున్నాడు. ఈ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన విషయాన్ని గుర్తించిన పోలీసులు బుదవారం అదుపులోకి తీసుకొని ఆమ్స్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# జీతం అడిగితే వాతలు తేలేలా కొట్టిన అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వాష్ రూమ్స్ శుభ్రం చేసే వ్యక్తి జీతం అడిగినందుకు వాతలు తేలేలా కొట్టినట్లు సమాచారం. గత రెండు నెలలుగా జీతం ఇవ్వకపోవ డంతో ఇల్లు గడవక నోరు తెరిచి అడిగినందుకు ట్రాఫిక్ కానిస్టేబుల్ తన పైశాచికత్వాన్ని ప్రదర్శిం చాడని విశ్వసనీయ సమాచారం. దీంతో బాధితుడు న్యాయం కోసం అబిడ్స్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిసింది. ఈ విషయం బయటికి పోక్కకుండా అబిడ్స్ ఇన్స్పెక్టర్ బాధితుడిని పిలిచి బుజ్జగించినట్లు వినికిడి. తనకు జరిగిన అన్యాయంపై పలువురు నేతలను బాధితుడు సంప్రదించగా, వారంతా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ను కలిసినట్లు సమాచారం. అంతా కలిసి బాధితుడికి, కొట్టిన ట్రాఫిక్ పోలీస్ తోటి సారి చెప్పినట్లుగా తెలియ వచ్చింది. అనంతరం ఈ విషయాన్ని బయటకు తెలపవద్దని ... రెండు నెలల జీతం వెంటనే ఇస్తామని బాధితుడికి నచ్చ చెప్పారని పలువురు అనుకుంటున్నారు. న్యాయం జరగాల్సిన స్టేషన్లో దౌర్జన్యాలు జరిగితే పేదలకు అండగా ఎవరు నిస్తారని పలువురు ప్రశ్నించారు. డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని ఎన్ని మార్లు ట్రైనింగ్ ఇస్తున్న.. కొందరి పోలీసుల తీరుతో డిపార్ట్మెంట్కు చెడ్డ పేరు వస్తున్నట్లు తెలుస్తుంది. అధికారులు బలహీనులకు అండగా నిలబడాలి తప్ప, చిన్నచూపు చూడకూడదని అనుకుంటున్నారు.

# ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలి

**జూన్,10వ తేదిలోపు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించాలి-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ తగిన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతోకల్సి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. శాంతికుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్. జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల స్కూల్ యూనిఫార్మ్లను కుట్టే బాధ్యతనుసైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫారంలో కుట్టే సామర్థ్యంగల మహిళా సంఘాలను గుర్తించి, వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లను సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్,మేజర్ మరమ్మతు పనులు,నిరుపయోగంగా ఉన్న టాయిలె ట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికలకోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యంకల్పన వంటి మౌళిక వసతులు అమ్మ పాఠశాల కమిటీలద్వారా జూన్,10వ తేదివరకు కల్పించాలని సి.ఎస్. ఆదేశించారు. యూ.డి.ఐ.ఎస్. ఈ. 2023 ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనును గుర్తించి,కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరుచేసి, జిల్లా సమాఖ్యకు అప్పగించాలన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాలవారిగా ఏగ్జిక్యూటీవ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్యకు కలెక్టరుకు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టరు కదిరవన్ పి. జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి, సి.పి.ఓ. డా. సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను చూరగొనాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి సేవ చేయడమే మన కర్తవ్యం అని, ఎల్లవేళలా వారి అవసరాలకు అనుగుణంగా నడుచుకొని వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను చురాగొనాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం 12వ డివిజన్ బిఆర్ఎస్ జెనరల్ సెక్రెటరీ బట్ట మురళి తన వుట్టిన రోజు సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు మురళిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, సభ్యులు గాలి శ్రీనివాస్, గోల్కొండ శ్రీను, గణేష్, లడ్డు, యుగంధర్, చంద్రమౌళి, రమణ, సురేష్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతకతతో రూపొందించిన మహీంద్రా పవరాల్ జనరేటర్ మార్కెట్లోకి విడుదల

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జనరేటర్ను మహీంద్రా పవరాల్ కంపెనీ మార్కెట్లో విడుదల చేసింది. సీపీసీబీ-4 ప్రమాణాలతో రూపొందించిన ఈ జనరేటర్ను మహీంద్ర పవరాల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ జైన్, రీకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వినోద్ వేణుతో కలిసి ప్రారంభించారు. 10కిలో వాట్స్ నుంచి 625 కిలోవాట్ల సామర్థ్యంతో అందుబాటులో ఉన్నాయని సంజయ్ జైన్ తెలిపారు. జనరేటర్ ఉత్పత్తిలో మహీంద్ర పవరాల్ దేశంలో 22శాతంతో రెండో స్థానంలో ఉందని ఆయన తెలిపారు. మిగతా జనరేటర్లతో పోలిస్తే మహీంద్ర జనరేటర్లు ఉత్తమ పనితీరు కనబరుస్తాయమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణానికి ఎలాంటి హానీ కలగకుండా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన ప్రమాణాలతో దీన్ని రూపొందించినట్లు సంజయ్ తెలిపారు. ఈ డీజిల్ జనరేటర్లను పూర్తిగా దేశంలోనే తయారు చేస్తున్నట్లు రీకాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వినోద్ వేణు తెలిపారు. ఈ జనరేటర్ నుంచి సూక్ష్మదూళి కణాలు, హానికారక వాయువుల విడుదల సాధారణ జనరేటర్లతో పోలిస్తే 90శాతం తక్కువగా ఉంటుందని వినోద్ వేణు తెలిపారు.




# భవాని కాలనీలోగల శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి ఆధ్వర్యంలో సాయిబాబాకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులందరికి వైష్ణవి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, నీలకంఠం,ఆశోక్కుమార్,పండిత్ గణేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్.సి. కమిషనర్కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగరానికి విచ్చేసిన పి.ఆర్.సి. కమీషనర్ను గురువారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఎస్.గంగాధర్ల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి వినతిపత్రం అందజేశారు. పే రివిజన్ కమీషన్ ప్రకారం నాల్గవ తరగతి ఉద్యోగులకు పూర్తిస్థాయిలో తగిన న్యాయం చేయాలని వారు ప్రత్యేకంగా పి.ఆర్.సి. కమీషనర్కు విన్నవించారు.

# నాసిక్లోని శ్రీత్రయంబకేశ్వర్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రిధేష్ జాగిర్దార్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాసిక్లోని చారిత్రాత్మకమైన శ్రీత్రయంబకేశ్వర్ ఆలయంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్ సందర్శించి, ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకం,అర్చన పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయన అతి పురాతనమైన దేవాలయాలు జీర్ణోద్ధారణ,ప్రభుత్వ నియంత్రణలనుంచి పురాతన దేవాలయాలను విముక్తి కలిగించాలంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండిత్ భరత్ భట్,సందీప్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# మూత్రపిండాల వ్యాధుల బారిన యువత

● 'క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఆఫ్ అన్ నోన్ ఆరిజిన్‌తో సతమతం - ఇది ఆందోళన కలిగించే అంశం ● తెలంగాణలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి మధుమేహమే ప్రధాన కారణం ● విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్



హైదరాబాద్, మార్చి 14, 2024: యువత మూత్రపిండాల వ్యాధి బారిన పడుతున్నారనివిరించి హాస్పిటల్ నెఫ్రాలజీ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ తెలిపారు. దీనికి 'క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఆఫ్ అన్ నోన్ ఆరిజిన్‌కారణమన్నారు. ఇది మ్రాతప్రిండాల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతుందన్నారు. దీని మూలాలు అస్పష్టంగా ఉన్నప్పటికీ యువకులలో తీవ్రమైన అనారోగ్యానికి దారి తీస్తుందన్నారు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమన్నారు. కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విరించి హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణమన్నారు. భారతదేశంలో2020లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందన్నారు. అనేక ఇతర వ్యాధులకు కూడా మధుమేహమే కారణమని చెప్పారు. మూత్రపిండాల వ్యాధి బారినపడుతున్న వ్యక్తుల సగటు వయస్సు 50 సంవత్సరాలు అన్నారు. అందులో 67శాతం పురుషులని తెలిపారు. ఆసక్తికరంగా.. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రెండు రెట్లు అధికంగా ఉన్నారని చెప్పారు. రోగులలో సగటు అంచనా వేసిన గ్లోమెరులర్ వడపోత రేటు (ఈజీఎఫ్ఆర్) అధ్యయనంలో 40 //1.73 ఒఅన్నారు. మూత్రపిండాల వ్యాధులతో ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. మూత్రపిండాల వైఫల్యం, హృఎదయ సంబంధ వ్యాధులకు చికిత్స చేయకపోతే మరణానికి దారితీస్తుందన్నారు. మూత్రపిండాల వ్యాధికి మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, ధూమపానం, మూత్రపిండాల సమస్యలు,మూత్రపిండ రాళ్ళు, పుట్టుకతో వచ్చే మూత్రపిండ సమస్యల కుటుంబ చరిత్ర కారణమన్నారు. మూత్రపిండాల వ్యాధిని అరికట్టాలంటే ముందుగా గుర్తించడం, చికిత్స కీలకమన్నారు. తెలంగాణలో మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణమని,హెచ్‌టీఎన్ (హైపర్‌టెన్షన్) రెండో స్థానంలో ఉందన్నారు. క్రానిక్ కిడ్నీ డిసిజ్ (సీకేడీ) చికిత్సలో ప్రధానంగా లక్షణాలను గుర్తించాలన్నారు. మందులు, షుగర్, బీపీ, రక్తహీనత, రీనల్ రీప్లేస్మెంట్ థెరపీ పై దృుష్టి పెడుతుందన్నారు. ఆర్ఆర్టీ ఉత్తమ రూపం మూత్రపిండ మార్పిడి అన్నారు. డయాలసిస్‌లో హీమోడయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్ ఉన్నాయన్నారు. ఏ డయాలసిస్ అనేది రోగి అవసరాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇటీవలి ఈఎస్కేడీ కోసం అనేక కొత్త పద్ధతులు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో హోమ్ హీమోడయాలసిస్,నాక్టర్నల్ డయాలసిస్, షార్ట్ డైలీ హీమోడయాలసిస్, వేరియబుల్, పోర్టబుల్ డయాలసిస్ పరికరాలు, బయో ఆర్టిఫిషియల్ కిడ్నీలు, ఆన్‌లైన్ హీమోడయాఫిల్ట్రేషన్ ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా విరించి హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్, స్పెషలిస్ట్ ఇంటర్వెన్షనల్ నెఫ్రాలజీ డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడమాట్లాడుతూ దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి సాధారణ లక్షణాలు వ్యాధి దశపై ఆధారపడి మారవచ్చున్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా-పారదర్శకంగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోయే పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించుటకు పటిష్టంగా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్వోలు,ఏ.ఈ. ఆర్.ఓ.లు,నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించాలని, కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా తమకు కేటాయించిన విధులను ఏలాంటి లోటుపాట్లకు ఏలాంటి తావులేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు హేమంత్ కేశవ్ పాటిల్,డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి, ఏ.ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలి : కె.యం. ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా మాజీ డి సి సి అధ్యక్షులు, నందానగర్ కృూఎష్ణవేణి టాలెంట్ స్కూల్ ఛైర్మన్ కె.యం. ప్రతాప్ అన్నారు. బుధవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకునే వరకు పట్టుదలతో చదవాలని అన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులచే నిర్వహింపబడిన సాంస్కృూఎతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృూఎషి చేస్తానని, పేద ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృూఎషి చేస్తానన్నారు.

## వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

-రెండు నెలల ఆదాయం రూ.98 వేలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ ప్రధాన రహదారిలో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదీనంలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం జరిగింది. ఈ సంవత్సరం జనవరి 11వ తేదీను ంచి ఈనెల 14వ తేదీ వరకు (రెండు నెలలపాటు) ఈ దేవస్థానంలోని హుం డీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించారు. మొత్తం 98 వేల 502 రూపా య లు వచ్చినట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్ర మం లో దేవస్థానం ఈవో గోవాడ సత్యనారాయణ, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ మోహ న్‌రెడ్డి, అర్చకులు కె.వెంకటరత్నం, డి.అంబప్రసాద్, సిబ్బంది, భక్తులు లక్ష్మీ పతి, రామారావు, కళ్యాణ్‌సింగ్, డి.మధుకర్, కృష్ణశాస్త్రి లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం

-కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

-వెంగళరావునగర్‌లో పవర్‌బోర్‌వెల్స్ ప్రారంభించిన కేంద్ర మంత్రి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్‌లోని ఈస్ట్ రహమత్‌నగర్ చాంద్‌పాషా దర్గా కల్లు కాంపౌండ్ గల్లీలో, లక్ష్మీనగర్ హనుమాన్ టెంపుల్ వద్ద పవర్ బోర్‌వెల్స్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వాన్ని నేడు యావత్ భారత దేశం కోరుకుంటోందన్నారు. మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రజల క్షేమం కోసం, దేశ క్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతోందన్నారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించబోతోందని పేర్కొన్నారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు నందికాశి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నగర ఉపాధ్యక్షులు కిలారి మనోహర్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కుషాయిగూడ కల్లుగీత సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకోవడం జరిగింది. కుషాయిగూడ కల్లుగీత గీత సహకార సంఘం అధ్యక్షుడిగా పనగట్ల రామరాజ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కాసుల సురేష్ గౌడ్ , ఉపాధ్యక్షుడిగా బుడంపల్లి వెంకటేష్ గౌడ్, డైరెక్టర్లుగా పంజాల బాబు గౌడ్ , లింగాల సత్యనారాయణ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులను కుషాయిగూడ గౌడ సభ్యులు శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుల రవీందర్ గౌడ్ సంకురి శ్రీనివాస్ గౌడ్, వులి ఆంజనేయులు గౌడ్ , కూరెల్లి అశోక్ గౌడ్, చిత్తుల నర్సింహా గౌడ్, పంజాల ముత్యాలు గౌడ్, సంకురి చైతన్య గౌడ్, సద్దల యాదయ్య గౌడ్, అంజయ్య గౌడ్, బాలయ్య గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్దే ధ్యేయం

## కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లిలో నూతనంగా చేపట్టిన అంతర్గత సీసీ. రోడ్లను లింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.. అనంతరం లింగంపల్లి ప్రజల సౌకర్యార్థం లింగంపల్లి డెవలప్మెంట్ ప్రెసిడెంట్ రవి యాదవ్ సొంత నిధులతో ఏర్పాటుచేసిన బోరింగ్ ను కార్పొరేటర్ ముఖ్య అతిధులుగా హాజరై కార్పొరేటర్ రాగం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...లింగంపల్లి లో 90 శాతం సీసీ. రోడ్లు పూర్తయ్యాయని మిగిలిన కొన్నిచోట్ల నూతన సీసీ. రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృాషి చేస్తానని అన్నారు. రోడ్లను నాణ్యత ప్రమాణాలతో చేపట్టారు లేదా అని అధికారులు పరిశీలించాలని కార్పొరేటర్ సూచించారు. అనంతరం బస్తీ దవాఖాన లో రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. డాక్టర్ల ను రోగులకు సరైన విధానం లో కావలసిన మందులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖాన కు వచ్చిన పేషెంట్లను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకుని, బస్తీ దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంచందర్, అశోక్, అజీమ్, సుభాష్, విష్ణు వర్ధన్ రెడ్డి, కే రవి, బుయ్యు మల్లేష్ గౌడ్, యాదగిరి, రాజారెడ్డి, రాకేష్ దేవులపల్లి, సాయి, హరీష్, విజయ్, సురేష్, రాజు, రేవంత్, మనోజ్,ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన భేష్

- ఇచ్చిన హామీల అమలుతో పాటు అభివృద్ధి రథాన్నిముందుకు తీసుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఆర్థిక అసమానతలను తగ్గించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీల అమలు జరుగుతుందని, ప్రజలకిచ్చిన హామీల అమలుతో పాటు.. అభివృాఎద్ధి రథాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విజయవ ంతంగా ముందుకు తీసుకవెళ్తున్నాడని ఐ.ఎన్.ట ి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ తెలిపారు. గురువారం బషీర్ బాగ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ... 100 రోజుల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని సమానత్వ పథంలో నడిపిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నియంతృాఎత్వ పాలనను అంతం చేసి ప్రజలు ప్రజాస్వామ్య పాలనను తీసుకొచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంలో అత్యంత శ్రద్ధ వహిస్తూ, ప్రజల అవసరాలకు ప్రతిస్పందిస్తు, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా పని చేస్తూ, జవాబుదారీ పాలనా కొనసాగిస్తుందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలు 'మహాలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 'గృాఎహ జ్యోతి', అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, 'రైతు భరోసా', 'చేయూత' వృాఎద్దులకు నెలకు 4 వేల పెన్షన్, ఆరోగ్య శ్రీ లిమిట్ 10 లక్షలకు పెంచడం, 'ఇందిరమ్మ ఇళ్ళు' ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు, 'యువ వికాసం' వంటివి ఇప్పటికే రాష్ట్రమంతటా ప్రారంభమై సక్రమంగా అమలు చేయబడుతున్నాయని అయన అన్నారు. వీటితోపాటు మహిళలకు వడ్డీ లేని రుణాల మంజూరుతో పాటు కళ్యాణ లక్ష్మి పథకంలో ఉచితంగా తులం బంగారం, ప్రజాపాలన అభయహస్తం, అర్హులైన ప్రతీ ఒక్కరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు చేస్తామని, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటుతో పాటు కులాలవారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొంత ప్రభుత్వమని, రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని భంగం చేయకుండా, ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తూ, ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా, ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ పాలనా కొనసాగిస్తుందని గుంజ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## రూట్స్ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మెయిన్ రోడ్డులో రూట్స్ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్ను గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత సంరక్షణ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి వ్యక్తికి అందమైన పళ్లు, పళ్లవరస ఎంతో ముఖ్యం అని, కొందరు సరైన శ్రద్ధ తీసుకోకపోవడం మూలం పండ్లు పాడైపోవడం, పుచ్చిపోవడం జరుగు తుందనీ, సరైన సమయంలో చికిత్స చే యించుకోవాలని, ముఖ్యంగా యువత పాన్, తంబాకు, గుట్కాలు తిని పళ్లను పాడుచేసుకుంటుంటారనీ అన్నారు. అలాంటి వారికి డెంటల్ ఆసుపత్రులు ఎంతో దోహదపడతాయి. . ఆసుపత్రి ఏర్పాటు చేసిన డాక్టర్లు అబెద్ అలీ కి ఎమ్మెల్యే , కార్పొరేటర్ అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, చిన్న, గుమ్మడి జంపాల్ రెడ్డి, బోయిని శంకర్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయనాకి పూర్వ వైభవం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్‌నగర్, మేజర్‌న్యూస్ : ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ పబ్బా ఆంజనేయ స్వామి ఆలయానికి పూర్వ వైభవం రానున్నదని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్‌నగర్‌లోని లోధా అపార్ట్‌మెంట్ వెనుక గల మూడు శతాబ్దాలుగా భక్తుల విశేష పూజలు అందుకుంటున్న శ్రీ పబ్బా ఆంజనేయ స్వామి మహా కుంభ సంప్రోక్షణ పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పూజల అనంతరం పండితులు వేద మంత్రాలతో తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉప్పల యాదగిరి, శేషు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, పటేల్, భూపాల్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పార్క్‌లో జిమ్ ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జుబ్లీహిల్స్ లొ పలు అభివృాఎద్ధి పనులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూసుఫ్గూడ డివిజన్ ప్రగతి నగర్ పార్క్ లో ఓపెన్ జిమ్ నిప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమం లో యూసుఫ్ గూడ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ దీపక్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగరాజు, ప్రేమ్ కుమార్, చంద్ర మోహన్, తాత రవి తదితరులు పాల్గొన్నారు..

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మంచి నిద్రకు పండంటి పది సూత్రాలు,వరల్డ్ స్లీప్ డే

● డా. శుభకర్ నాదెళ్ల ● కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్
● కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్



హైదరాబాద్ మేజర్ న్యూస్: ఈ సంవత్సరం మార్చి 15 న శుక్రవారం రోజున అంతర్జాతీయ నిద్ర దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నిద్ర యొక్క ప్రాముఖ్యత, నిద్రకు సంబంధించిన జబ్బుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ సంవత్సర యొక్క థీమ్ గ్లోబల్ హెల్త్ కోసం స్లీప్ ఈక్విటీ ప్రపంచవ్యాప్తంగా వివిధ జనాభా, ప్రాంతాలలో నిద్ర ఆరోగ్యంలో అసమానతల కారణంగా,ప్రపంచవ్యాప్తంగా అదనపు భారం, ఆరోగ్య అసమానతలను సృా ఎష్టిస్తోంది ఇప్పుడు నిద్ర గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.నిద్ర మన జీవితంలో ఒక ముఖ్య భాగం.నిద్ర అనేక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. నిద్ర లేమి వల్ల హైబిపి, గుండె సమస్యలు, షుగర్, ఊబకాయం, పక్షవాతం, మానసిక సమస్యలు వంటి అనేక అరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సుమారు 45శాతం మంది ప్రపంచ జనాభాకు నిద్రకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారని అంచనా. కానీ వీరిలో అవగాహన లేకపోవడం వల్ల మూడవ వంతు బాధితులు మాత్రమే డాక్టర్లను సంప్రదిస్తున్నారు.నిద్రకు సంబంధించిన జబ్బులలో స్లీప్ అప్నియా అనేది చాలా ముఖ్యమైన సమస్య. స్లీప్ అప్నియా ఉన్న వారికి ప్రధానంగా గురక, నిద్రలో ఊపిరి ఆగి మెలుకువ రావడం, పగలు అతి నిద్ర, నీరసం, తలనొప్పి వంటి లక్షణాలు కనబరుస్తారు. పాలీ సోమ్నోగ్రఫీ (నిద్ర పరీక్ష) ద్వారా ఈ సమస్యను గుర్తించవచ్చు. సీపీఏపీ థెరపీ, బరువు తగ్గడం, కొన్ని రకాల శస్త్రచికత్సల ద్వారా ఈ జబ్బుకు చికిత్స చేయవచ్చు. **మంచి నిద్రకు పది సూత్రాలు** 1. ప్రతి రోజు నిద్రకు ఒకటే సమయాన్ని కేటాయించాలి. ప్రతి రోజు ఒకటే సమయానికి నిద్ర పోవడం అలాగే ఒకే సమయానికి నిద్రలేవడం ఆరోగ్యానికి మంచింది. 2. రాత్ర్ వూట తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. అలాగే రాత్రపూట ఆలస్యం చేయకుండా త్వరగా భోజనం చేయాలి. 3. కాఫీ, టీ ఎక్కువగా త్రాగడం,పోగాకు నమలడం ,సిగరేట్, బీడీలు త్రాగడం,ఆల్కహాల్ తీసుకోవడం వంటి అలవాట్లు నిద్రలేమి, నిద్రకు సంబంధించిన జబ్బులను కలిగిస్తాయి.ఈ అలవాట్లు మానుకోవాలి. 4. మొబైల్ ఫోన్, కంప్యూటర్, టీవీల నుండి వచ్చే బ్లూ లైట్కు కనీసం నిద్ర సమయానికి రెండు గంటల ముందు నుండి దూరంగా ఉండాలి. 5. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర సమయం,నాణ్యత పెరుగుతాయి. రాత్రపూట అతిగా వ్యాయామం, జిమ్ చేయడం మంచిది కాదు.6. రాత్ర్ నిద్ర పోయే ముందు తేలికపాటి నడక, ధ్యానం చేయడం, సంగీతం వినడం మంచిది. 7. పగటిపూట నిద్రపోయే అలవాటు ఉంటే 45 నిమిషాలు మించకుండా చూసుకోవాలి.8. బెడ్రూం వాతావరణం నిశబ్దంగా, వీలైనంత చీకటిగా సరైన టెంపరేచర్లో తాజా గాలి వచ్చేలా ఉండాలి.9. మానసిక ఆందోళనను కలిగించే విషయాలు రాత్రపూట నిద్ర సమయంలో చర్చించడం మంచిది కాదు.10. 'నిద్రించె బెడ్ శుభ్రంగా ఉంచుకోవాలి, బెడ్ మీద పని చేసుకోడం మొబైల్ చూడడంవంటి పనులు చేయకూడదు. నిద్రలేమి ,అతిగురక , ఆయాసం వంటి నిద్రకు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే పల్మోనాలజిస్ట్ని కలిసి చికిత్స చేయించుకోవాలి.

## ఉస్మానియా ఆసుపత్రి నెఫ్రాలాజీ ప్రొ. డా. మనీషా సహాయ్‌ను సత్కరించిన డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఉస్మానియా ఆసుపత్రిలో నెఫ్రాలాజీ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా. మనీషా సహాయ్‌నుకల్సి ముజీబ్‌హుస్సేనీ ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర డైరీని,క్యాలెండర్‌ను అందజేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ప్రతి ఏటా పది మంది పెద్దలను వారి,వారి వృత్తిలో చేసిన సేవల కార్యనిర్వాహణ చేస్తున్న వారిని గుర్తించి సన్మానించుకోవడం హైదరాబాద్ జిల్లా అనవాయితీఅని,కొన్ని అనివార్య కారణాలవల్ల డా. మనీషా సహాయ్ ఆరోజున రానందున ,నేడు తమ యూనియన్ ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్ చేతులుమీదుగా డా. మనీషా సహాయ్‌ను సన్నాన పత్రంతో ఘనంగా సత్కరించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్, అడిషనల్ సూపరింటెండెంట్ డా. బి. త్రివేణి, డా. రాకేష్ సహాయ్,జిల్లా కార్యవర్గ సభ్యులు వైదిక్, ఆసుపత్రి యూనిట్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ రహీం,కార్యదర్శి టి. లక్ష్మి,సభ్యులు పి. రాజు,డి.వి. కులకర్ణి, ఎస్.అనూప్‌కుమార్, బి. శోభ, ఎస్. మధుసూదన్,మహ్మద్ నజీర్,ఎన్.సురేఖ,ఎం.అఖిలలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమర్‌ఖాన్ మాట్లాడుతూ సమాజంలో సేవ చేసే వారిని గుర్తించడం హైదరాబాద్ జిల్లా ప్రత్యేకతఅని, నేడు అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం సందర్భంగా విచ్చేసిన అతిథులకు ప్రత్యేకంగా శుభాభివందనలు తెలియజేశారు.

## అందుబాటు ధరల్లో వేసవి విహారయాత్రలు - చల్లని ప్రదేశాలలో సేదతీరుతూ ఎంజాయ్ చేద్దాం.

హైదరాబాద్ మేజర్ న్యూస్:కోవిడ్ 19 ప్రభావంతో ఎంతగానో కుదేలైన పర్యాటక రంగం, ఇప్పుడు ప్రగతి పథంలో శర వేగంతో ముందుకు సాగుతోంది. ఇటు ప్రజలు కూడా ఎప్పుడు సెలవులు దొరికితే అప్పుడు తమ తమ ఫేవరేట్ స్పాట్స్కు వెళ్ళి, రిలాక్స్ అవ్వడానికి, రిట్రట్ చెందడానికి ఎంతగానో మొగ్గుచూపుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో సైతం తమ తమ విహారయాత్ర విశేషాలను, ఫోటోలు, వీడియోల రూపంలో ఎప్పటికప్పుడు పంచుకోవడం పాటు, పలువురికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఈ వేసవికాలంలో చల్లచల్లని ప్రదేశాలలో సేదతీరుతూ హాలిడే ట్రిప్లను ఆస్వాదించాలనుకునేవారికి అటు విమానయాన సంస్థలతో పాటు, ఇటు ట్రావెల్ ఏజన్సీలు కూడా ముందస్తు ప్రణాళికలు, ఆఫర్లతో వాతావరణాన్ని హోరెత్తిస్తున్నాయి. కొన్ని విమానయాన సంస్థలు ఇప్పటికే పలు ఆఫర్లు ప్రకటిస్తుండగా, ట్రావెల్ ఏజన్సీలు అతితక్కువ బడ్జెట్లో అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రూప్ డిపార్చర్ టూర్లు సిద్ధం చేస్తున్నాయి.మండు వేసవిలో చల్లని ప్రాంతాల్లో దేశీయంగా కేరళ, ఊటీ, గోవా, కొడైకెనాల్, శ్రీనగర్, సిమ్లా, అరుణాచల్ ప్రదేశ్ తదితర ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండగా, అంతర్జాతీయంగా శ్రీలంక, వియత్నాం, సింగపూర్, మలేషియా, థాయ్ల్యాండ్, దుబాయ్ వెళ్ళేందుకు ఎక్కువమంది మొగ్గుచూపుతున్నారు. అంతేకాక ఈ మధ్యకాలంలో ఎక్కువగా క్రూజ్ రంగం పుంజుకోవడంతో నౌకాయానం చేయడానికి ఇష్టపడే



ప్రయాణికులు కొచ్చిన్, గోవా, ముంబై, అండమాన్ ప్రాంతాలను క్రూజ్ నౌకల ద్వారా చుట్టివస్తున్నారు. హైదరాబాద్, నారాయణగూడాలో ప్రముఖ ట్రావెల్ ఏజన్సీ గగన్ విహారి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ అధినేత అజయ్ అన్నల్దాస్ మాట్లాడుతూ... ఈ సారి వేసవిలో భారీ స్థాయిలో పర్యాటక రంగం వృా ఎద్ధిరేటును నమోదుచేసుకోనుందని, కేవలం విహారయాత్రలేకాక ఆధ్యాత్మిక పరంగా తీర్థయాత్రలు చేసేవారి సంఖ్య గత కొద్ది కాలంగా గణనీయంగా పెరిగిందని, తమ వద్దకు వచ్చే కస్టమర్లు ఎక్కువగా వారణాశి, అయోధ్య వంటి క్షేత్రాలను తరచుగా సందర్శించడానికి మక్కువ చూపుతున్నట్లు తెలిపారు. తాము ఇప్పటికే థాయ్లాండ్, దుబాయ్, వియత్నాం, శ్రీలంక మొదలయిన దేశాలకు గ్రూప్ డిపార్చర్లను చేస్తున్నట్లుగాను, దేశీయంగా ఉత్తరభారత దేశంలో గోల్డెన్ ట్రయాంగిల్ అని పిలువబడే ఢిల్లీ – ఆగ్రా – జైపూర్ లను, దక్షిణ భారత దేశంలో కేరళ, గోవా లకు కస్టమైజ్డ్ ప్యాకేజీలను అందిస్తున్నట్లు తెలియజేశారు. తమ ఇంటి నుంచీ బయలు దేరినది మొదలు మరలా ఇంటి వద్దకు తిరిగి చేరే వరకు పూర్తి స్థాయిలో రవాణ, వసతి సదుపాయాలు అందిస్తూ, పర్యాటకులకు చక్కని హాస్పిటాలిటీని తోడ్పాటును అందించడంతో పాటుగా, ఎవరి బడ్జెట్కి తగిన రీతిలో వారికి అనుకూలమైన విధంగా ప్యాకేజీలను అందించడం తమ ప్రత్యేకత అని పేర్కొన్నారు. అత్యంత తక్కువ ధరల్లో, బడ్జెట్ ఫ్రెండ్లీగా విహాయాత్రలు చేయదలచుకున్న వారు ఏదో లాస్ట్మినిట్లో హడావుడి ఫ్లైట్ బుకింగ్లు, హోటల్ బుకింగ్ లు చేసుకోవడం కంటే కూడా తమ వద్ద ముందస్తుగా ఫ్లైట్లను, హోటళ్ళను బుక్ చేసుకోవడం ద్వారా దాదాపుగా సగం ధరకే విహారయాత్రలను ఏ చింతా లేకుండా ఆస్వాదించవచ్చునని తెలియజేశారు.★ ముందస్తు ప్రణాళికతో టూర్ ప్లాన్చేసుకునేవారికి పలుచోట్ల బీచ్ ప్రాపర్టీలు లభించే వీలుంటుందని తెలిపారు. అలానే విమానం టికెట్లు కూడా త్వరగా బుక్ చేసుకోవడం ద్వారా తమ కష్టార్జితాన్ని తెలివిగా ఉపయోగించుకున్నట్లౌతుందని, ఆలస్యం అవుతున్న కొలది, ఒక్కోమారు టికెట్లు దొరకని పరిస్థితులు కూడా ఎదురుకావచ్చని తెలిపారు. ముందస్తుగా బుక్ చేసుకున్నవారికి ప్రత్యేక డిస్కౌంట్లను ఆఫర్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఇద్దరు అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ సరఫరా నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టాస్క్‌ఫోర్స్,సౌత్ వెస్ట్ జోన్ టీమ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఇద్దరు అంతర్ రాష్ట్ర డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న నిందితులను పట్టుకుని వారివద్దనుంచి సుమారు 14లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. జీవన్‌రామ్ రావు రాథోడ్ (26),ఆనంద్ భీమ్ సింగ్ జాదవ్ (27)ఇద్దరుకల్సి మహరాష్ట్రనుంచి అక్రమంగా డ్రగ్స్‌ను కారులో తీసుకుని వస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంలో, పోలీసులు వలపన్ని గుడిమల్కాపూర్ ప్రాంతంలో గుడిమల్కాపూర్ పోలీసుల సహకారం తీసుకుని మెహిదీపట్నం పిల్లర్ నెం.54వద్ద మాటువేసినట్లు, ఇద్దరు నిందితులు తెలిసిన వారికి అమ్మేందుకు వెళ్ళుతుండగా, తమ పోలీసులు కారును ఆపివేసి, తనిఖీ చేయగా, అందులో సుమారు రూ.14లక్షల విలువైన డ్రగ్స్ లభించిందని డి.సి.పి. తెలిపాను. విచారణ నిమిత్తం వీరిద్దరిని అదుపులోకి తీసుకుని గుడిమల్కాపూర్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్ వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి, ఎస్.ఐ.లు బి. ఆజీత్ సింగ్, గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు,ఎస్.ఐ. సైదుద్దీన్‌తోపాటు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా అడల్‌టేరెటెడ్ బ్లాక్ పెప్పర్‌ను అమ్ముతున్న నిందితుడి అరెస్టు



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంబజార్ చేపల మార్కెట్ ప్రాంతంలో వినోద్ ట్రేడింగ్ కంపెనీ దుకాణం యాజమాని టాస్క్‌ఫోర్స్ ,సౌత్ ఈస్ట్ జోన్ టీమ్‌లకు దాడిచేసి, అక్రమంగా అడుల్టేరేటెడ్ బ్లాక్ పెప్పర్‌ను అమ్ముతున్నట్లు సమాచారం లభించడంలో, ఆ దుకాణంమీద దాడిచేసి, వినోద్ కుమార్ అనే నిందితుడిని పట్టుకుని,దుకాణంనుంచి సుమారు నాలుగు లక్షల విలువైన బ్లాక్ పెప్పర్ మిక్స్‌డ్ పపాయ సీడ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. విచారణ నిమిత్తం నిందితుడిని షాహినాయత్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావు,ఇన్‌స్పెక్టర్ డి. వెంకటరెడ్డి, ఎల్. బాలు చౌహాన ఎస్.ఐ.లు ఎం. అనంతచారి, పి. సాయిరామ్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ డాక్టర్‌ను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ డాక్టర్‌గా చెలామణి అవుతున్న ఓ వ్యక్తిని కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్ సెంట్రల్ జోన్ టీమ్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి వైద్య చికిత్సకు సంబంధించిన పలు పరికరాలను స్వాధీనం చేసుకుని, విచారణ నిమిత్తం నకిలీ డాక్టర్‌ను అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. ఈ దాడి కేసులో డి.సి.పి. రాశ్మి పెరుమల్,ఇన్‌స్పెక్టర్ ఎన్.రామకృష్ణ, ఎస్.ఐ. నాగేష్‌తోపాటు సెంట్రల్ జోన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో వినికిడి క్లినిక్‌ను పరిచయం చేసిన ఆరా హియరింగ్ అండ్ స్పీచ్ కేర్, సిగ్నియా భాగస్వామ్యంతో



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆరా హియరింగ్ అండ్ స్పీచ్ కేర్, ముంబై, ఢిల్లీ చెన్నైలలో విస్తరించి ఉన్న వినికిడి క్లినిక్ల యొక్క ప్రఖ్యాత నెట్వర్క్, డబ్ల్యుఎస్ కింద ఒక ప్రీమియర్ బ్రాండ్ అయిన సిగ్నియా భాగస్వామ్యంతో హైదరాబాద్లోని పంజాగుట్టలో అధునాతన వినికిడి కేంద్రాన్ని ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. ఆడియాలజీ. ఈ ఆధునిక సౌకర్యాన్ని,రాష్ట్ర ఆరోగ్య,వైద్య, కుటుంబ సంక్షేమ మంత్రి,దామోదర్ రాజనర్సింహ ఆడియోమెట్రీ, టిమ్పానోమెట్రీ, వినికిడి సహాయ ట్రయల్ ఫిట్టింగ్, ప్రోగ్రామింగ్, సర్వీసింగ్ వంటి ప్రత్యేక సేవలతో పాటు అనేక రకాల ఉపకరణాలతో పాటు సమగ్ర మైన ఆడియోలాజికల్ సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నారు. వినికిడి లోపం అనేది జీవితంలోని ఏ దశలోనైనా ఎవరినైనా ప్రభావితం చేయగల పరిస్థితి మరియు తక్షణ శ్రద్ధ అవసరం. భారతదేశ జనాభాలో దాదావు 6% మంది వివిధ స్థాయిలలో వినికిడి లోపంతో బాధపడుతున్నారని పరిశోధనలు సూచిస్తున్నాయి. సకాలంలో జోక్యం చేసుకోకపోతే, ఈ పరిస్థితి గణనీయమైన శారీరక సామాజిక సవాళ్లకు దారి తీస్తుంది. సిగ్నియా యొక్క విస్తారమైన ఉత్పత్తి శ్రేణి వినికిడి సంరక్షణ నిపుణులను పరిశ్రమ యొక్క అత్యంత పూర్తి రీఛార్జ్ చేయగల వినికిడి పరిష్కారాలను అందించగల సామర్థ్యాన్ని అందిస్తుంది, తద్వారా సరైన రోగి సంరక్షణకు భరోసా ఇస్తుంది. రీచార్జిబిలిటీ, కనెక్టివిటీ, స్పీచ్ క్లారిటీ మరిన్నింటిని విస్తరించే పరిశ్రమ–మొదటి సాంకేతికతలలో సిగ్నియా ఆవిష్కరణకు నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది.హైదరాబాద్లో మా క్లినిక్ని ప్రారంభించడం అన్ని వయసుల వినియోగదారుల యొక్క విభిన్నమైన అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా, వినూత్న వినికిడి పరిష్కారాలను అందించే మా మిషన్లో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఆరా హియరింగ్ అండ్ స్పీచ్ కేర్లో, 2010 నుండి మా క్లయింట్లకు అత్యున్నత స్థాయి అకౌస్టిక్ సొల్యూషన్లను అందించడంలో మా అంకిత భావం ఉంది.నేడు హైదరాబాద్లో 3 క్లినిక్లను ప్రారంభించినందుకు మేము గర్విస్తున్నాము, మొదటి 100 మంది రోగులకు మొత్తం 3 కేంద్రాల లో ఉచిత వినికిడి తనిఖీలు అందించబడతా యని ఆరా హియరింగ్ అండ్ స్పీచ్ కేర్ సీఈవో నైతిక్ షా పేర్కొన్నారు.ఆరాలో, అర్హత కలిగిన ఆడియోలజిస్టు వినికిడి లోపం యొక్క లక్షణాలు, కారణాలను, పరిశోధించడంలో సహాయం చేస్తారు. వినికిడి లోపం మరింత క్షీణించకుండా నిరోధించడానికి మరియు ప్రజలు మెరుగ్గా కమ్యూనికేట్ చేయడం లో సహాయపడే పరిష్కారాలను అందిస్తారు. వినికిడి లోపం యొక్క ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో చికిత్స ఫలితాలను పెంచడంలో ముందస్తుగా గుర్తించడం, సత్వర జోక్యం చాలా ముఖ్యమైనవి.ఉచిత వినికిడి చెకప్ కోసం అపాయింట్మెంట్ బుక్ చేసుకోవడానికి, +919992 419 993కి కాల్ చేయండి

# ఖేలో తెలంగాణ- జీతో తెలంగాణ క్రీడలు ప్రారంభం

## సికింద్రాబాద్ పార్లమెంట్ మహిళా క్రీడోత్సవాలు





డిప్యూటి సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; జింఖానా మైదానంలో అటల్ బిహారీ వాజ్పై ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన మహిళ క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కేంద్రమంత్రి బిజెపి జి. కిషన్ రెడ్డి హాజరై, క్రీడా పోటీలను శ్రీ గణేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసానికి, దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

ఖేలో ఇండియా జీతో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించి కాసేపు క్రీడాకారుల ఆటలను తిలకించారు. ఈ సందర్భంగా ఏబీవీ ఫౌండేషన్ అధ్యక్షురాలు కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో మహిళలను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నట్టు ఆమె తెలిపారు.

**క్రీడలను ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం: రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ ..**

జింఖానా మైదానంలో జరుగుతున్న క్రీడలను రాజ్యసభ సభ్యుడు కే లక్ష్మణ్, శ్రీ గణేష్ తో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడల పట్ల నరేంద్ర మోడీ ప్రోత్సాహం ఉంటుందని, క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన తెలిపారు. శ్రీ గణేష్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంట్ లోని మహిళల క్రీడలు నిర్వహించడం జరుగుతుందని క్రీడలు మానసిక ఉల్లాసని కలిగిస్తాయని ప్రతి ఒక్కరు కూడా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంత దీపిక తదితరులు పాల్గొన్నారు.

# డీకే శివకుమార్‌ను కలిసిన మాజీ మంత్రి మల్లారెడ్డి

- త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారా ?? ● మల్లారెడ్డి గెలుస్తాడా, లేక రేవంత్ రెడ్డి మైనంపల్లి గెలుస్తారా. ??
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన మల్లారెడ్డి కలయిక



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత, బిఆర్ఎస్ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తన కుమారుడు భద్రారెడ్డితో కలిసి, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను కలిశారు. మరో రెండు రోజుల్లో ప్రియాంక గాంధీని కలవడానికి అపాయింట్మెంట్ తీసుకున్నట్లు కూడా తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు లు, మల్లారెడ్డి భూ కబ్జాదారుడని వేల ఎకరాలను కబ్జా చేశారని, తిరిగి ప్రజలకు ఇవ్వాలని అనేక విధాలుగా పరోక్షంగా దాడి చేస్తున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీలోకి మల్లారెడ్డిని నిరాకరించడంతో, మల్లారెడ్డి నేరుగా డీకే శివకుమార్ ను కలిసి పైరవీలు చేస్తున్ననట్లు నియోజకవర్గం వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజుల క్రితం మల్లారెడ్డి వారి అల్లుడు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ల అక్రమ విద్యా సంస్థలను, కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన విషయం అందరికీ తెలిసిందే. మల్లారెడ్డి అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసమే అధికార పార్టీలోకి వస్తున్నట్లు నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఓ మీడియా ప్రతినిధి, డీకే శివకుమార్ ఎందుకు కలిశారు అని అడగగా, వ్యాపార లావాదేవీల గురించి శివకుమార్ ను కలశానని మల్లారెడ్డి తెలిపారు. తను పార్టీ మారబోనని, గతంలో కూడా స్థానిక రిపోర్టర్లకు తెల్చి చెప్పారు. ఏది ఏమైనా మల్లారెడ్డి గెలుస్తాడా ?. లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావుల డిమాండ్ నెరవేరుతుందా ? అని మల్కాజ్ గిరి పార్లమెంటు వ్యాప్తంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని, విశ్వాసనీయ సమాచారం.



## మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 14) : మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైముదా అన్నారు. గురువారం చేవెళ్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జనాభాలో సగ భాగమైన మహిళలకు పురుషులతో సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల రక్షణకోసం ఎన్ని చట్టాలు చేసిన లైంగిక వేధింపులు, వరకట్న చావులు ఆగటం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. మహిళలు చైతన్యవంతమైనప్పుడే వారి హక్కులు పొందవచ్చున్నారు. జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, లలిత, అనురాధ, యాదమ్మ, జయమ్మ తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి విజయం సాధించాలి

### ఉపాధ్యాయులు చెన్నారెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 14 ) : ప్రతి విద్యార్థి అత్యున్నత విజయం సాధించాలి అని ఉపాధ్యాయులు చెన్నారెడ్డి అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వపరిపాలన, వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులకు భవిష్యత్తులో గొప్ప స్థానానికి ఎదగాలని మర్గనిర్ధేశం చేశారు. ప్రతి విషయాన్ని అభ్యసించాలని పేర్కొన్నారు. పది విద్యార్థులు తప్పనిసరి 10/10అర్హత సాధించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమ శిక్షణతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అద్యక్షుడిగా పాండాల జంగయ్య గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 14) : బీజేపీ మండల అద్యక్షుడిగా పాండాల జంగయ్య గౌడ్‌ను నియమించినట్లు జిల్లా అద్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తానని, కార్యకర్తలు, కమిటీలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పాండాల జంగయ్య గౌడ్ తెలిపారు. కాగా పాండాల జంగయ్య గౌడ్ గతంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా , మండల ఇంచార్జీగా, ఆరుట్ల గ్రామ ఉపసర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. తన అద్యక్ష నియామకానికి సహకరించిన జిల్లా అద్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు వింజమూరి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దన్నే భాషయ్య, సీనియర్ నాయకులు మారగోని శ్రీశైలం లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ కళాశాలలో ఆడ్మిషన్లు పొందాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 14) : ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ముగిసిన నేపథ్యంలో అధ్యాపకులు పరీక్షా కేంద్రాల వద్దకు వెళ్లి డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలపై ముద్రించిన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. డిగ్రీలో ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఉచితంగా దోస్త్ ఆన్‌లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్‌చేస్తున్నట్లు తెలిపారు. అధ్యాపకులు అనురాధ, రూప్న, వైష్ణవి, జ్యోతి, షేక్ మహబూబ్, రవీందర్ తదితరులు ఉన్నారు.